# కేసీఆర్ క్రికెట్ టోర్నీ: అదరగొట్టిన 'పండు 11' జట్టు

**- కెప్టెన్ పండు నేతృత్వంలో రన్నరప్‌గా నిలిచిన బీరంగూడ టీమ్**

**- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ**

**అమీన్‌పూర్ మార్చి : 01 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ – బీరంగూడ డివిజన్ పరిధిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో కెప్టెన్ పండు సారథ్యంలోని 'పండు 11 బీరంగూడ' జట్టు అద్భుత ప్రదర్శనతో రన్నరప్‌గా నిలిచింది.మొత్తం 52 జట్లు పాల్గొన్న ఈ మెగా టోర్నమెంట్‌లో, ఆరంభం నుండి దూకుడు ప్రదర్శించిన పండు 11 జట్టు, ఫైనల్ వరకు దూసుకెళ్లి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. కెప్టెన్ పండు తన చాకచక్యంతో జట్టును ముందుండి నడిపించగా, కోచ్ పుణ్య అందించిన శిక్షణ క్రీడాకారుల విజయంలో కీలక పాత్ర పోషించింది.





**ప్రముఖుల అభినందనలు:**

రన్నరప్‌గా నిలిచిన పాండు 11 జట్టు సభ్యులను టోర్నమెంట్ నిర్వాహకులు మాణిక్ యాదవ్ తో పాటు, ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎర్రోళ్ల శ్రీను, ఆదర్శ్ రెడ్డి, మీరాజ్ ఖాన్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడా స్ఫూర్తితో ఆడి రన్నరప్‌గా నిలిచిన పాండు టీమ్ సభ్యులను కొనియాడారు.యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు మాణిక్ యాదవ్ ఇటువంటి టోర్నీని నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, స్థానిక నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ పాలకవర్గానికి సన్మానం

**- ప్రముఖ సంఘ సేవకులు కట్ట నగేష్ పటేల్**



**చేగుంట మార్చ్ 01, మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం చందాయిపేట్ గ్రామం లో నూతనంగా ఎన్నికై న గ్రామ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేసి, ప్రజల మన్ననలు పొందాలని గజ్వెల్ ప్రముఖ సంఘ సేవకులు కట్టే నగేష్ పటేల్, అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాయలంలో సర్పంచ్ తాలూకా మహేశ్వరీ, సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, పెద్ద శివనూర్ సర్పంచ్ నర్సిములు, ఉప సర్పంచ్ అన్నం మల్లేష్ ను వార్డ్ మెంబెర్స్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం తాను మాట్లాడుతూ.సర్పంచ్ లు తమ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ .గ్రామాన్ని అభివృద్ధి చేయాలాన్నారు,ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, గ్రామ వార్డ్ మెంబెర్స్, నాయకులు బాసా రాజు, ఆక్బార్,శోభన్, ఆనందాస్ ఆంజనేయులు, మైసరి దుర్గయా, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట మాదిగ అమరవీరులకు నీవాళ్ళులు




**చేగుంట మార్చ్ 01 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ చేగుంట మండల అధ్యక్షుడు ఒ (రుక్మాపూర్ ఉపసర్పంచ్) కొలుపుల రామస్వామి మాదిగ అద్వర్యంలొ,అమరవీరుల చిత్రపటాలకు పువ్వుల మలలు వేసి ఘణంగ నివళ్ళు అర్పించి అమరవీరుల సంసరణ దినోత్సవం జరుపుకోవడం జరిగింది.కొలుపుల రామస్వామి మట్లడూతుఎస్సీ వర్గీకరణ లక్ష్యసాధన కోసం ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పాటు కొనసాగిన సామాజిక ఉద్యమంలో జాతి కోసం తృణప్రాయంగా ప్రాణాలు అర్పించిన దండోరా ముద్దుబిడ్డలు,మాదిగ అమరవీరులు వారి ఆశయమైన ఎస్సీ వర్గీకరణను సాధించుకొని నేడు ఫలితాలను జాతి పొందుతున్న ఈ సందర్భంలో మాదిగ అమరుల త్యాగాలను ఎలుగెత్తి చాటి చెప్పుదశీ వారి జ్ఞాపకాలను మనసునిండా స్మరించుకుందాం.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొలుపుల రామస్వామి మాదిగ, మండల ఉపద్యక్షుడు నిల రాములు. మండల కోశాధికారి బక్క సాయిబాబా,మండల సలహాదారులు కొన్మండ శంకర్.పొట్టి గణేష్ మాదిగ. పుర్ర అగం మాదిగ. టీఎస్ ఎమ్మార్పీఎస్ జతియకార్యదర్శ ఎర్ర యాదగిరి మాదిగ.శ్రవన్ కుమార్ మాదిగ.సుంచు బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి దారిలో 'నరకం'.. డ్రైనేజీ మురుగులో భక్తుల ప్రయాణం!

**- బీరంగూడ ప్రధాన రహదారిపై వారం రోజులుగా పొంగుతున్న మురుగు.. జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**







**అమీన్‌పూర్ మార్చి : 01 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** దైవ దర్శనానికి వెళ్లే భక్తులకు కష్టాలు తప్పడం లేదు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానానికి వెళ్లే ప్రధాన రహదారిపై గత వారం రోజులుగా డ్రైనేజీ మురుగు నీరు నదిలా ప్రవహిస్తోంది. అటుగా వెళ్లే భక్తులు, పాఠశాల విద్యార్థులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా జిహెచ్ఎంసి అధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**మురుగులోనే 'దైవ దర్శనం'.. ఇంతకంటే దౌర్భాగ్యం ఉందా ?**

నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకోవడానికి ఇదే రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. అయితే రోడ్డుపై మోకాలోతున నిలిచిన మురుగు నీటిలోనే వాహనాలు వెళ్లాల్సి వస్తోంది. "పవిత్రమైన గుడికి వెళ్లే దారిలో ఇలా మురుగు నీటిలో తడిసి వెళ్లడం ఎంత దౌర్భాగ్యం? స్వామివారిని దర్శించుకునే ముందు ఇలాంటి అపవిత్రమైన స్థితిలో వెళ్లాల్సి రావడం అధికారుల అసమర్థతే" అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**స్తంభించిన జనజీవనం – స్కూల్ పిల్లల అవస్థలు:**

ఈ రహదారి కేవలం భక్తులకే కాకుండా చుట్టుపక్కల కాలనీల వారికి కూడా ఏకైక మార్గం. పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు ఈ మురుగు నీటిలోనే నడుస్తూ వెళ్తుండటంతో అనారోగ్య బారిన పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు నిత్యం తిరిగే ఈ రహదారిపై సమస్య కనిపిస్తున్నా, వారి కళ్లకు ఆ మురుగు కనిపించడం లేదా అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

**అధికారులు ఇప్పటికైనా మేల్కొంటారా?**

వారం రోజులుగా ఫిర్యాదులు చేస్తున్నా జిహెచ్ఎంసి యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే డ్రైనేజీ అడ్డంకులను తొలగించి రోడ్డును శుభ్రం చేయాలని, లేనిపక్షంలో స్థానిక ప్రజలు, భక్తులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.

# మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్

**- పేద కుటుంబానికి ఆర్థిక భరోసా**

**- ప్రతినెల 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తా**



**చేగుంట మార్చ్ 01 మెదక్ టుడే న్యూస్** ?చేగుంట ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ చేగుంట గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీక్ తన ఉదారతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన పొట్టి శ్రీను ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ క్రమంలో శ్రీను దశదిన కర్మ కోసం గతంలోనే క్వింటాల్ బియ్యం అందజేసిన రఫీక్, ఆ కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయారు. మృతుడి పిల్లలు చిన్నవారు కావడం, ఆదాయ వనరులు లేకపోవడంతో శ్రీను భార్య రాణికి ప్రభుత్వం నుండి వితంతు పింఛను మంజూరయ్యే వరకు ప్రతి నెలా ఒకటో తారీఖున తన సొంత ఖర్చులతో 2000 రూపాయల ఆర్థిక సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు వారి ఇంటికి వెళ్లి రాణికి 2000 రూపాయల నగదును అందజేశారు. కష్టకాలంలో ఆదుకుంటున్న ఉపసర్పంచ్ రఫీక్ సేవలను గ్రామస్తులు కొనియాడుతున్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి గల్లంతు: అమీన్‌పూర్ సీఐ నరేష్






**అమీన్‌పూర్, మార్చి 01:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొమ్మనకుంట చెరువులో చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి గల్లంతైనట్లు సీఐ నరేష్ తెలిపారు. సీఐ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈరోజు సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో బొమ్మనకుంటకు చెందిన యాదగిరి అనే వ్యక్తి, తనతో పాటు మరొకరితో కలిసి స్థానిక బొమ్మనకుంట చెరువు పక్కనే ఉన్న ఒక చిన్న కుంటలో చేపల వేట కోసం వెళ్లారు.చేపల కోసం వల విసిరిన క్రమంలో, ఆ వల నీటిలో చిక్కుకుపోయింది. దానిని తీసే ప్రయత్నంలో యాదగిరి అనే వ్యక్తి నీటిలో మునిగి గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న అమీన్‌పూర్ పోలీసులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గల్లంతైన వ్యక్తి కోసం డీఆర్ఎఫ్ బృందాలు మరియు పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ నరేష్ వివరించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో 'కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ – సీజన్ 3' దిగ్విజయం

**- యువతలో క్రీడా స్ఫూర్తిని నింపడమే లక్ష్యం: బిఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్**

**- విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆదర్శ్ రెడ్డి**

**అమీన్‌పూర్ మార్చి: 01(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ పరిధిలోని ఐలాపూర్ వేదికగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 'కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ – సీజన్ 3' ముగింపు వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. గత కొన్ని రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 52 జట్లు పాల్గొని తమ క్రీడా ప్రతిభను చాటాయి.

**సమైక్యతకు వేదికగా టోర్నీ:**



యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించాలనే సంకల్పంతో మాణిక్ యాదవ్ గారు ఈ టోర్నమెంట్‌ను దిగ్విజయంగా నిర్వహించారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు క్రీడాకారులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, క్రీడల ద్వారా స్నేహభావాన్ని చాటారు.

**బహుమతుల ప్రధానోత్సవం:**

హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్ అనంతరం విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులను అందజేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ శ్రీ ఎర్రోళ్ల శ్రీనివాస్ , పటాన్‌చెరు నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ ఆదర్శ్ రెడ్డి విజేతలకు ట్రోఫీలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాణిక్ యాదవ్ మాట్లాడుతూ.. యువతకు క్రీడల పట్ల ఉన్న మక్కువను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. రన్నరప్‌గా నిలిచిన పాండు 11 బీరంగూడ జట్టును, కెప్టెన్ పాండును మరియు కోచ్ పుణ్యను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మీరాజ్ ఖాన్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగదీష్, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొని టోర్నీని విజయవంతం చేశారు. ఈ వేడుకలో బిఆర్ఎస్ శ్రేణులు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# నగరంలోని అమెరికా రాయబార కార్యాలయం వద్ద భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్ :**ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు దాడులకు పాల్పడటం.. అందుకు ప్రతీకారంగా ఇరాన్ ప్రతిదాడులు చేస్తుండటం లాంటి పరిణామాల నేపథ్యంలో పశ్చిమాసియాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మరోవైపు అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ చనిపోవడాన్ని ఖండిస్తూ పలు దేశాల్లోని అమెరికా రాయబార కార్యాలయాల దగ్గర ఆందోళనలు జరుగుతున్నాయి. పాకిస్థాన్‌లోని కరాచీ నగరంలో అమెరికా కాన్సులేట్ దగ్గర జరిగిన ఘర్షణల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. నేపథ్యంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ దగ్గర గచ్చిబౌలి పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నానక్‌రామ్‌గూడలోని యూఎస్ కాన్సులేట్ వద్ద భారీగా బలగాలను మోహరించారు. ఖమేనీ మృతిని నిరసిస్తూ నిరసన ర్యాలీలు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల సమాచారంతో బారికేడ్లను ఏర్పాటు చేశారు. అటువైపుగా వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

